బీఆర్ఎస్‌తోనే బంగారు భవిష్యత్

పోల్యనాయక్‌తండాలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

- ముడుదండ్ల ఎంపీటీసీ సునీతాబాలవర్ధిరాజు

చందంపేట, నవంబర్ 13 : బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణకు బంగారు భవిష్యత్ ఉంటుందని ముడుదండ్ల ఎంపీటీసీ ఇస్లావత్ సునీతాబాలవర్ధిరాజు అన్నారు. సోమవారం మండలంలోని పోల్యనాయక్‌తండాలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. శ్రీనునాయక్, కోట్య నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన పిల్యతండా వాసులు

మూడో సారి కేసీఆర్ సీఎం కావడం ఖాయం

- బీఆర్ఎస్ నాయకుడు ముడావత్ మంతూనాయక్

కొండమల్లేపల్లి, నవంబర్ 13: కొట్లాడి సాధించుకున్న తెలంగాణకు ముచ్చటగా ముడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మూడావత్ మంతూనాయక్ అన్నారు. సోమవారం మండంలోని వర్ధమానిగూడెలోని పిల్యతండాలో వివిధ పార్టీలకు చెందినవారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. వారంతా సీఎం కేసీఆర్‌కే తమ మద్దతు అంటూ ప్రకటించారు. ఈ సందర్భంగా మంతునాయక్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ ప్రారంభించారని తెలిపారు. రైతు లకు 24గంటల ఉచిత విద్యుత్‌తో పాటురైతుబంధు, రైతుబీమా లాంటి ఎన్నో పథకాలను దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. 60 ఏండ్లలో జరగని అభివృద్ధి తొమ్మిదిన్నరేండ్ల చేసి చూపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. తెలంగాణ రాకముందు, ఇప్పుడు అభివృద్ధిలో మార్పును గమనించాలని అన్నారు. దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ కారు గుర్తుకు ఓటేసి అధిక మోజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. సురేష్‌నాయక్, రాములునాయక్, పుర్యనాయక్, రమేష్‌నాయక్, బలరాంనాయక్, గణేష్‌నాయక్, శ్రీధర్‌నాయక్, లాలునాయక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆకారం గ్రామ శాఖ ఉపాధ్యక్షుడిగా సైదులు

శాలిగౌరారం, నవంబర్ 13: మండలంలోని బీఆర్ఎస్ ఆకారం గ్రామ శాఖ ఉపాధ్యక్షుడిగా గద్దల సైదులును ఏకగ్రీవంగా నియమించినట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ ప్రకటించారు. సోమవారం రాత్రి గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా గద్దల సైదులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

ఎమ్మెల్యే గాదరి కిశోర్ గెలుపునకు కృషి చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వెంకన్నగౌడ్

శాలిగౌరారం, నవంబర్ 13: తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ అన్నారు. మండలంలోని ఆకారం గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన 10కుటుంబాలు సోమవారం రాత్రి వెంకన్నగౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి వెంకన్నగౌడ్ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్ గెలుపునకు కృషి చేయాలని ఆయన కోరారు. గ్రామ శాఖ అధ్యక్షుడు బైరు నాగరాజుగౌడ్, అక్కెనపెల్లి లింగయ్య, కారింగుల పాండు, వేముల సైదులు, లెనిన్, విజయ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వెంకన్నగౌడ్

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఆడబిడ్డల కోసం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
- కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

దేవరకొండలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్, పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి

దేవరకొండ, నవంబర్ 13: సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో మండలంలోని బొల్లిగుట్టతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 100 కుటుంబాలు, వెంకట్‌తండా చెందిన మరో 100 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాతూ పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం కావాలని అన్నారు. నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. రైతులకు 24 గంటల విద్యుత్ అందించే ప్రభుత్వం కేసీఆర్‌దే అని తెలిపారు. పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీమూబారక్ లాంటి పథకాలు అందిస్తున్న మహనీయుడు కేసీఆర్ అని ఆయన గుర్తు చేశారు. రైతులకు రైతు బీమా, రైతుబంధు లాంటి పథకాలు అందిస్తున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని పేర్కొన్నారు. మూడోసారి కేసీఆర్ సీఎం కాగానే రాష్ట్రంలో 93లక్షల మంది తెల్ల రేషన్ కార్డులున్న వారికి సన్నబియ్యం అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో గెలవగానే సీఎం కేసీఆర్ గ్యాస్ సిలెండర్ రూ.400కే అందిస్తారని, ఆసరా పెన్షన్లు రూ.5వేలకు పెంచనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి, నేనావత్ కిషన్‌నాయకులు, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు టీవీఎన్‌రెడ్డి, జెడ్పీటీసీ సలహదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, నాయకులు కడారి సైదులు, తిరపతయ్య, నాగవరం నరేందర్‌రావు, రమావత్ రమేష్, మాజీ ఎంపీటీసీ జెల్లా రెణుగౌడ్, పాత్లావాత్ దశ్రునాయక్ తదితరులున్నారు.

బీఆర్ఎస్ అధికారంలోకి రావడం తథ్యం

చందంపేట: రాష్ట్రంలో మరోమారు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్‌నాయక్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కిషన్‌నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్ గెలుపు ఖాయమని దీమా వ్యక్తం చేశారు. దేవరకొండ ఖిల్లా మరోసారి గులాబీ జెండా ఎగురుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ముత్యాల సర్వయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను నమ్మొద్దు

దేవరకొండరూరల్ : కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న నమ్మశక్యం కాని హామీలను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని కొండభీ మనపల్లి, ఎర్రబిచ్చతండా, తాటికోల్ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు సుమారు 300 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు బీఆర్ఎస్‌లోకి చేరుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుభాష్, టీవీయన్ రెడ్డి, సురేష్‌గౌడ్, కిషన్‌నాయక్, నరేందర్ రావు, రేణుగౌడ్, దశ్రూ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాలు

నేరెడుగొమ్ము(చందంపేట): ప్రజా సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం నేరెడుగొమ్ము మండలంలోని గుర్రపుతండాలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కేతావత్ బహదూర్‌తో పాటు 150 కుటుంబాలు ఎమ్మెల్యే రవీంద్రకుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు బీఆర్ఎస్‌కే అధికారం కట్టబెడుతాయని దీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోకు గ్యారెంటీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నేనావత్ కిషన్‌నాయక్, జగన్‌లాల్‌నాయక్, ఎంపిపి పద్మహన్మానాయక్, జడ్పిటిసి బాలునాయక్, రమేశ్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతయ్య, టోప్యనాయక్, అభిషేక్ నాయక్, ఎంపిటిసి సంతోష్, పూల్‌సింగ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చందంపేటలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కిషన్‌నాయక్

వెంకట్‌తండాలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్, పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి

బీజేపీని వీడి బీఆర్ఎస్‌లోకి చేరికలు

త్రిపురారం, నవంబర్ 13: రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీని వీడి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నట్లు పొనుగోటి రమేష్ తెలిపారు. బీజేపీకి చెందిన 40 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ విజయేందర్‌రెడ్డి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. సోమవారం రాత్రి బీఆర్ఎస్ కార్యాలయానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు చేరికల కోసం భారీ ర్యాలీతో రావడంతో మండల కేంద్రమంతా ఒక్కసారిగా గులాబీమయమైంది. సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యం లో బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు రమేష్ తెలిపారు. నిడమనూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ జానయ్య, మాజీ ఎంపీపీ ధూలిపాల రామచంద్రయ్య, రైతుబంధు డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అవిరెండ్ల సైదులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జంగిలి శ్రీనివాస్, చింతకాయల యాదయ్య, అరుణ్‌రెడ్డి, బైరం కృష్ణయ్య, శ్యాంసుందర్ రెడ్డితో పాటు పార్టీలో చేరినవారిలో మెరుగు మహేష్, రెమడాల రమేష్, హుస్సేన్, మేకల విజయ్‌కుమార్, మహేష్, గణేష్, వెంకటేష్ ఉన్నారు.

బీజేపీని వీడి బీఆర్ఎస్‌లోకి చేరిన వారితో ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్